ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలి

జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లాలో ఈనెల 12 నుంచి 20వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ సప్లిమెంటరీ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత అధికారులను కోరారు. ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపైజిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి డి.మంజులవీణతో కలసి సోమవారం నాడు ఆమె సమన్వయసమావేశాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా మే 12 నుంచి 20వరకు ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయన్నారు. ఒకేషనల్ మరియు జనరల్ గ్రూపుల నుంచి 4,914 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు చెప్పారు. మొదటి సంవత్సరం పరీక్షలు ఉదయం 9.00 గం.ల నుంచి మధ్యాహ్నం 12.00గం.ల వరకు, ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 గం.ల నుంచి సాయంత్రం 5.30గం.ల వరకు జరుతాయని తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ముందుగానే చేరుకోవాలని, ఇందుకు తగినవిధంగా ఆర్టిసి బస్సులను నడపాలన్నారు. విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చూడాలని, నిరంతర విద్యుత్, తాగునీరు, ఇతర మౌలిక వసతుల ఏర్పాట్లు కల్పించాలని చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు, ఓఆర్ఎస్, ప్రథమ చికిత్స తదితర ఏర్పాట్లుచేయాలని సంబంధిత అధికారులను ఆమె కోరారు. పరీక్ష కేంద్రాల వద్ద అధికారులు సెల్ ఫోన్లు వాడరాదని, 144 సెక్షన్ అమలు చేయాలని చెప్పారు. వివిధ శాఖలకు అప్పగించిన విధులను బాధ్యతగా సక్రమంగా నిర్వర్తించాలని ఆమె ఆదేశించారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి డి.మంజులవీణ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఇంటర్ పరీక్షల్లో జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారని, ఇందుకు కృషిచేసిన జిల్లాలోని ప్రతి అధికారికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. గతపరీక్షలలో అధికారులు సంపూర్ణ సహకారం అందించి పరీక్షలు సజావుగా జరిగేలా సహకరించారని, అదేవిధంగా సప్లిమెంటరీ పరీక్షల్లో కూడా సహకారం అందించి సజావుగా జరిగేలా కృషిచేయాలని కోరారు. ఈసమావేశంలో పోలీస్, పోస్టల్, విద్యా శాఖ, రవాణా శాఖ, వైద్య ఆరోగ్యం, పంచాయతీ, విద్యుత్ తదితర శాఖల అధికారులు, అధికార ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సాకి గెడ్డపై చెక్ డాం నిర్మాణం రూ.40 లక్షలతో పనులు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: మండలంలోని తాళ్లబురిడి, ఎల్ఆర్ పేట, పుట్టూరు గ్రామాల మీదగా ప్రవహిస్తున్న సాకి గెడ్డపై చెక్ డాం నిర్మించేందుకు రంగం సిద్ధమైంది. సాకిగెడ్డ ప్రవాహం మూలంగా వందలాది ఎకరాలు సస్యశ్యామలంగా పండుతుంది. అయితే గత వైసిపి హయాంలో కొందరు నాయకులు గెడ్డను ఆక్రమించుకొని వారి స్వార్థాల కోసం నీటి ప్రవాహాన్ని వారికి అనుకూలంగా మలుచుకున్నారని ఇటీవల ఆయకట్టు రైతులు ఎమ్మెల్యే విజయ్‌చంద్ర దృష్టికి తీసుకువెళ్లారు. గెడ్డ ఆక్రమణలపై పూర్తిస్థాయి దర్యాప్తు చేయాలని, అలాగే చెక్ డాం నిర్మిస్తే మరిన్ని ఎకరాలకు పూర్తిస్థాయిలో సాగునీరు అందుతుందని ప్రధానంగా పంట పొలాలకు వెళ్లే సమయంలో నీరు వృధా కాకుండా సద్వినియోగం అవుతుందని ఎమ్మెల్యే విజయ్ చంద్ర దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన చెక్ డాం నిర్మించేందుకు సానుకూలంగా స్పందించారు. దీనిపై సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులతో మరియు రెవెన్యూ శాఖ అధికారులతో సమావేశమై చెక్ డాం నిర్మాణానికి 40 లక్షలు మంజూరు చేశారు. ఈ నిర్మాణ పనులు ఖరీఫ్ సీజన్ కు ముందే చిట్టిబట్టి వద్ద చెక్ డాం నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. ఏదేమైనా రైతుల కోరిక మేరకు అడిగిన వెంటనే సాకి గెడ్డ ఆక్రమణలపై దర్యాప్తు చేపట్టి, చెక్ డాం నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కాలువలను శుభ్రం చేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పట్టణంలోని ముప్పై వార్డుల పరిధిలోని ప్రాంతాల్లో దోమలు విజ్రంభిస్తున్నాయని వాటి నివారణ కు చర్యలు చేపట్టి దోమల నుంచి పట్టణ ప్రజలకు విముక్తి కల్పించాలని సిపిఐ ఎం.ఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి సంగం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన నిరసన వ్యక్తం చేస్తూ పట్టణంలో దోమలు ఎక్కువైపోయాయని మురుగు నీటి కాలువల్లో మురుగు పెరిగి పోవడం వల్ల దోమలు విజృంభించడంతో ప్రజలు విషజ్వరాల బారిన పడుతున్నారన్నారు. కొన్ని మురుగునీటి కాలువల్లో విష సర్పాలు చేరి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు దోమల నివారణ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ అధికారులు మరియు మున్సిపాలిటీ అధికారులు స్పందించాలని ఇప్పటికే వర్షాలు మొదలయ్యా యని అయినా మరియు కాలువల్లో ఈగలు దోమలు చేరి విష జ్వరాలు వచ్చే పరిస్థితి ఉందని తక్షణమే కాలువలను శుభ్రం చేసి ప్రజల ఆరోగ్యం ప్రాణాలు కాపాడాలని సంగం కోరారు.

ప్రజాసమస్యలపై ప్రజా దర్బార్

విశాలాంధ్ర-సీతానగరం: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించ దానికి పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తెలిపారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజలు వినతుల ద్వారా అందించిన సమస్యలను పరిశీలించి వాటిలో కొన్నింటికి తక్షణమే పరిష్కార మార్గాన్నీ చూపి,మరి కొన్ని సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి పూర్తి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను సూచిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు.

127 కేజీల గంజాయి పట్టివేత

విశాలాంధ్ర-పాచిపెంట: పాచిపెంట గ్రామానికి కూత వేటి దూరం లోఉన్న పద్మాపురం జంక్షన్ వద్ద సోమవారం127 కిలోల గంజాయితో కారును స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసినట్లు సాలూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి రామకృష్ణ విలేకరులకు తెలిపారు. పోలీసులు వివరాలు ప్రకారము ఒరిస్సా మీదగా అక్రమ వ్యాపారస్తులు అడ్డ త్రావల్లో గంజాయి అక్రమ రవాణా చేసి పద్మాపురం జంక్షన్ లో కారును నిలిపి వేసి ఉందని, ఈ విషయం తెల్ల కారు పద్మాపురం జంక్షన్ లో ఎవరు గుర్తు తలియని వక్తలు నిలిపివేశారని సంబంధిత విఆర్ఓ కి తెలియడంతో ఈ విషయాన్ని పాచిపెంట ఎస్సై కు సమాచారం రావడంతో పద్మపురం జంక్షన్ కు తన సిబ్బందితో కారు వద్దకు వెళ్లి పరిశీలించగా గంజాయి(నాలుగు)ప్యాకెట్లు ప్లాస్టిక్ సంచుల్లో ఉన్నవి గుర్తించి కారుతో పాటు గంజాయి స్టేషనుకు తరలించినట్లు సిఐ తెలిపారు.. కేసును పాచి పెంటఎస్ఐ నమోదు చేసి సర్కిల్ ఇన్స్పెక్టర్ దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ఈ ఐదు నెలల్లో సుమారుగా 2000 కిలోల గంజాయిను అక్రమంగా రవాణా చేస్తున్న వారి నుండి పట్టుకున్నట్లు సిఐ తెలిపారు. ఎస్సై తమ ధైర్య సాహసాలతో స్టేషన్కు వచ్చిన ఐదు నెలలో భారీ గా గంజాయిని పలుమార్లు పట్టుకున్నట్లు తెలిపారు. వెంట ఎస్సై వెంకట్ సురేష్ ఏఎస్ఐ ముసలి నాయుడు ట్రైనింగ్ ఎస్సీలు సిబ్బంది పాల్గొన్నారు.

నేరేడు మానుగూడ రహదారి కి మరమ్మతులు చేయండి

విశాలాంధ్ర-కురుపాం :మండలం లో మరిపల్లి పంచాయితీ లో గల నేరడమానుగూడ గిరిజన గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా పాడైపోయిందని మరమ్మత్తులు చేపట్టాలని ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి బి. అనిల్ డిమాండ్ చేశారు. సోమవారం పాడైనటువంటి రోడ్డు వద్ద నుండి ఆ గ్రామ గిరిజనులతో కలిసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మొండెంఖల్ గ్రామం నుండి జోడిమాను గుడా, ఇప్పలగుడ్డి గ్రామల వరకు సుమారు 3 కి.మి గత ప్రభుత్వ హయం లో రోడ్డు వేసిన సందర్భంగా నేరడమాను గూడా రహదారి వెంట భారీ వాహనాలు వెళ్లడంతో రోడ్డు మొత్తం పాడై, రాళ్లు తెలి ద్విచక్రవాహనాలతో, ఆటోలతో వెళ్ళనన్న సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయని కావున ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే రోడ్డు మరమ్మత్తులు పనులు చేపట్టాలని ఆదివాసి గిరిజన సంఘం తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు ఆరిక గంగారావు, మండంగి ఇండియా, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన : ఎమ్మెల్యే నిమ్మక

విశాలాంధ్ర-సీతంపేట: మండలం కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ సమగ్రశిక్ష (2024-25) రూ 212.02 లక్షలు నిధులతో నూతనంగా ఏర్పాటు చేయబడే అదనపు వసతుల నిర్మాణం అభివృద్ధి పనులు కే.జీ.బీ.వీ. జూనియర్ కళాశాల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గున పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ. ఈ అభివృద్ధి పనులు త్వరగా నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు గుత్తేదారుకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బిడ్డిక సంధ్యారాణి, ఐటిడిపి కోఆర్డినేటర్ ఇమరక పవన్, సీతంపేట తెలుగుదేశం పార్టీ మండల అధ్యకుడు సవరతోట మోఖలింగ%శీ%, సీతంపేట జనసేన పార్టీ మండల అధ్యకుడు మండంగి విశ్వనాథం , ప్రసాద్ మరియు వివిధ హెూదాలో ఉన్న సీతంపేట మండల కూటమి నాయకులు, కార్యకర్తలు సర్పంచ్ కళావతి, మరియు ఎంపీడీవో తాడింగి. కృష్ణ, ఎన్ హరిప్రసాద్ ఈఈ, ఏ శ్రీరామ్ మూర్తి డిప్యూటీ ఈఈ, వి. రామకృష్ణ,ఏఈ, కాంట్రాక్టర్ పోగిరి. అర్జున కేజీబీవీ పాఠశాల సిబ్బంది పాల్గున్నారు.

విశాలాంధ్ర విలేఖరి రమణమూర్తి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యేలు

విశాలాంధ్ర-సీతంపేట: పాలకొండ నియోజకవర్గం బామిని మండలం బిల్లుమాడ గ్రామానికి చెందిన కొత్తూరు మండల సీనియర్ పత్రిక విలేకరి కలిశెట్టి రమణమూర్తి సతీమణి ఇటీవల మరణించడంతో శ్రీకాకుళం పార్లమెంట్ తెదేపా అధ్యక్షులు & పాతపట్నం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణ మూర్తి పరామర్శించారు. అలాగే పాలకొండ శాసనసభ్యులు నిమ్మక. జయకృష్ణ విశాలాంధ్ర విలేకరి రమణమూర్తి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైరంగా ఉండాలని తెలిపారు.

ఎమ్మెల్యే విజయ్ చంద్రకు ఘన సన్మానం

విశాలాంధ్ర-పార్వతీపురం: ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రకు విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీలో ఎస్.వీ కెన్ ఆర్గనైజేషన్ ఘనంగా సన్మానించింది. ఆర్గనైజేషన్ ఏర్పాటుచేసి పది సంవత్సరాలు అయిన సందర్భంగా వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్రను ఆర్గనైజేషన్ నిర్వాహకులు ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్ వి కెన్ ఆర్గనైజేషన్ పదేళ్లు పూర్తి చేసుకోవడం అభినందనీయమన్నారు. ఆర్గనైజేషన్ ద్వారా పేద విద్యార్థులకు బట్టలు, బుక్స్ ఇవ్వడం ఇలాంటి మంచి సేవ కార్యక్రమములు చేపట్టడం ఆనందకరంగా ఉందని ఇలాంటి మంచి సేవకార్యక్రమాలు చేపట్టి మరింత గుర్తింపు తెచ్చుకోవాలని భవిష్యత్తులో మరిన్ని సేవ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో ఆర్గనైజేషన్ నిర్వాహకులు ,తదితరులు పాల్గొన్నారు.

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

వారం దినముల్లోగా రిపోర్టు అందించాలి : డిఆర్ఓ

'విశాలాంధ్ర వార్తకు స్పందన'

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: స్థానిక పాత్రుని కోనేరుపై జరుగుతున్న ఆక్రమణలను తొలగించాలంటూ స్థానికుల వినతి మేరకు శనివారం విశాలాంధ్ర దినపత్రికలో ప్రచురితమైన పాత్రుని కోనేరుపై ఆక్రమణలను తొలగించండి వార్త వెలువడింది.ఈ విషయంపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బందితో కోనేరు ప్రాంతంలో ఆక్రమణ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరిస్తూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక విభాగ అధికారి ప్రమీలరాణి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. వారం దినములలోగా రిపోర్ట్ అందజేయాలి. ఈ కోనేరుపై జరుగుతున్న ఆక్రమణలను తొలగించమని కోరుతూ విశాలాంధ్ర దినపత్రికలో వెలువడిన కథనాన్ని సోమవారం కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ హేమలతకు స్థానికులు తెలియజేసి ఆ ప్రాంత సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ తాను ఆర్డీవో గా ఉన్నప్పటి నుంచి ఈ సమస్య ఉందని దీనిపై ఇంతవరకు ఎందుకు మున్సిపల్, రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు మండల తహసిల్దార్ కు డిఆర్ఓ హేమలత హెచ్చరించారు. సుందరీకరణ చేసేందుకు పట్టణంలో నాలుగు కోనేరులను గుర్తించడం జరిగిందని ఆ నాలుగింటిలో పాత్రుని కోనేరు కూడా ఉందని కావున ఈ చెరువు యొక్క భౌగోళిక స్థితిగతులను గుర్తించి ఆక్రమణలను తొలగించి వారము దినములలోగా రిపోర్టును అందజేయాలని మున్సిపల్ కమిషనర్ కు తాసిల్దార్ కు ఆమె ఆదేశించారు.

జిడిపి 15% పెరుగుదలకు కృషి చేయండి

ఎ్రపైమరీ సెక్టార్ అధికారుల వర్క్‌షాప్‌లో జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు: విజన్ 2047 నాటికి 15 శాతం గ్రోత్ రేట్ పెరుగుదలకు ప్రైమరీ సెక్టార్ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రైమరీ సెక్టార్ శాఖలైన వ్యవసాయ అనుబంధ శాఖలు, ఎస్ ఎం ఐ, పరిశ్రమలు, స్పైస్ బోర్డ్ అధికారులతో నిర్వహించిన వర్క్ షాప్ లో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా నుండి ప్రైమరీ సెక్టార్ లో రూ,15 వేల కోట్ల వాటా ఉందన్నారు. దానిని మరో 15 శాతం పెంచేందుకు గల అవకాశాలపై చర్చించారు. అదేవిధంగా జిల్లాలో వ్యవసాయ అధారిత పరిశ్రమలు ఏర్పాటుకి గిరిజనులను ప్రోత్సహించాలన్నారు. ముఖ్యంగా వ్యవసాయ ఖర్చులు తగ్గించగలిగితే ఉత్పాదకత పెరుగుతుందన్నారు. మిరియాలు, కాఫీ రైతులు ఇదివరకటితో పోలిస్తే లక్షలలో అధిక ఆదాయం పొందున్నారని గుర్తు చేసారు. సచివాలయం స్థాయిలో సిబ్బంది రైతులకు సరైన మార్గదర్శకం చూపించాలని, అవసరమైన పంటలు, విత్తనాలు వినియోగించే విధంగా చైతన్య పరచాలని ఆదేశించారు. రైతులు గ్రూపులుగా ఏర్పడితే మధ్యవర్తులు లేకుండా వారు అడిగిన ధరకే కొంటారని కలెక్టర్ విశ్లేసించారు. గ్రూపులుగా ఉన్న రైతులకు అన్నివిధాల లబ్ది చేకురుతు౦దన్నారు. ప్రైమరీ సెక్టార్ లోని శాఖలన్నీ ఒకే యూనిట్ గా పని చేయాలని సూచించారు. మరో ఐదేళ్ల లో జిల్లా ఆర్గానిక్ జిల్లాగా మారనున్న నేపధ్యంలో గ్రూపులు, ఎఫ్ పిఒలు, సంఘాలుగా ఏర్పడి అధిక లబ్ది పొందాలని సూచించారు. మండల స్థాయిలో మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో మిగిలిన సెక్టార్ల మండల అధికారులు సభ్యులుగా కమిటీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వర్క్ షాప్ లో సంయుక్త కలెక్టర్ డా. ఎంజే అభిషేక్ గౌడ, సబ్‌కలెక్టర్ సౌర్యమన్ పటేల్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

అటవీ ఉత్పత్తులు మార్కెటింగ్ కు ట్రైబల్ ఇ.కామ్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు,: జిల్లాలో గిరిజన రైతులు సంఘాలుగా ఏర్పడి అటవీ ఉత్పత్తుల ను ఆన్లైన్ లో అమ్మే విధంగా "ట్రైబల్ ఇ. కామ్" ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలు నుండి జిసిసి, వివిధ సంస్థలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ, స్వర్ణాంధ్ర విజన్ 2047 కు అనుగుణంగా 15 శాతం వృద్ధి రేటు సాధించటానికి ట్రైబల్ ఇ.కామ్ ఒకవేదికగా ఉపయోగ పడుతుం దన్నారు. వారికి మార్కెటింగ్ సదుపాయం కల్పించి మార్కెటింగ్ పై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అటవీ ఉత్పత్తులకు మార్కెట్ చేస్తున్న జిసిసి విధానంలో ఎఫ్ పిఒలను, సంఘాలను ప్రోత్సహించాలని సూచించారు. జిల్లలో కాఫీ, మిరియాలకు అత్యధిక డిమాండ్ ఉందని, వాటిని బ్రాండింగ్, గ్రేడింగ్ చేయడంపై శిక్షణలు ఇవ్వాలని, అదేవిధంగా వాటిని ఇ. కామ్ ద్వారా మధ్యవర్తుల ప్రమేయమ లేకుండా మార్కెటింగ్ చేస్తే గిరిజన రైతులకు లబ్ది చేకూరుతుందని వివరించారు.

జీఓ3 పై మాట్లాడే అర్హత వైసీపీ కి లేదు

ఏపీ టూరిజం డైరెక్టర్, రాష్ట్ర కార్యదర్శి కిల్లు వెంకట రమేష్ నాయుడు

విశాలాంధ్ర-మాడుగుల: మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఏపీ టూరిజం డైరెక్టర్ రాష్ట్ర కార్యదర్శి కిల్లు వెంకట రమేష్ నాయుడు :జి ఓ నెంబర్ 3 పై వైసిపి నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను గిరిజనులు నమ్మే ప్రసక్తి లేదని, గిరిజను లను రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలని చూసే వైసిపి నాయకులు కు గుర్తు ఉందో లేదో అసలు, జి, ఓనెంబర్ 3నీ తెచ్చింది తెలుగు దేశం పార్టీ అని, 1986లో జీవో3 నీ తెచ్చింది తెలుగుదేశం పార్టీ అని మరిచిపోతున్నారని. గిరిజనులకు మేలు చేసింది కేవలం టిడిపి మాత్రమేనని ఆయన అన్నారు. వైసిపి పార్టి ఏం వెలగబెట్టిందో చెప్పాలని . వైసిపి జిల్లా అధికార ప్రతినిధి సురేష్ కుమార్ ఇచ్చిన ప్రకటనపై ఆయన మండిపడ్డారు. అసలు గిరిజనులకు వందశాతం ఉద్యోగాలు ఉండాలనే ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ జీవో నెంబర్ త్రీ ని తీసుకువచ్చిందని అది తెలియని వ్యక్తులు ఏదేదో మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. పోరాడాల్సిన అసెంబ్లీలో పోరాడకుండా. వైకాపా నేతలు ఉనికి కోసం పాట్లు పడుతున్నారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల చేత ఎన్నుకోబడిన నేత అసెంబ్లీకి వెళ్లకుండా అగచాట్లు పడుతున్నారని. గిరిజనుల అమూల్యమైన ఓటులను పార్టీ అధినేత కాళ్ల వద్ద తాకట్టు పెట్టారని కేవలం పార్టీ కోసం గిరిజన సమస్యలను గాలికి వదిలేసారని వైకాపా నేతలను ఉద్దేశించి అన్నారు. గిరిజనులపై అంత చిత్తశుద్ధి ఉంటే తమ ప్రభుత్వ హాయంలో ఎందుకు స్పెషల్ డిఎస్సి తీయలేదో చెప్పాలని ప్రశ్నించారు. స్పెషల్ డిఎస్సీ మాట దేవుడెరుగు. కనీసం మెగా డీఎస్సీ కూడా ఆరోజు తీయలేకపోయారని అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో జీవో నెంబర్ 3 కొట్టివేయబడితే కనీసం కోర్టులో కేసు వేసి పోరాడలేని దౌర్భాగ్యస్థితి ఆ రోజు మీ చేతుల్లో ఉందన్నారు. కొద్దిమంది నేతలు మాట్లాడు తున్నట్టు. కరోనా కష్ట సమయంలో మేము చేసిన సేవలు ఏప్రభుత్వం చేయలేదని మీరు చెబుతున్నట్టు గా. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సహాయనిధి కాకుండా మీరు ఏం చేశారో చెప్పాలని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ జీవో నెంబర్ 3 పై స్పష్టమైన హామీ ఇచ్చినప్పటికీ. గిరిజన ప్రజలు వైసిపి పైనే నమ్మకం చూపి ప్రజా సమస్యలు పైన పోరాడతారని నమ్మి గిరిజన ప్రాంతాల్లో వైసీపీని గెలిపించారని గెలిచిన తరవాత గిరిజనుల నమ్మకాన్ని తాకట్టుపెట్టి ఈరోజు గిరిజనులకు అన్యాయం చేస్తున్నది గిరిజన వైసిపి ఎమ్మెల్యేలా, ఎంపీలే అని అన్నారు.

రేషన్ బియ్యం కొన్నా.. అమ్మినా క్రిమినల్ కేసులు తప్పవు

విశాలాంధ్ర-రంపచోడవరం: ఏజెన్సీల తెల్ల రేషన్ కార్డుల లబ్దిదారులు ఎవరైనా తనక పెట్టిన, తీసుకున్న రేషన్ బియ్యం అమ్మినా, రేషన్ బియ్యం కొన్న అటువంటి వారిపై క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాల్లో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలకు ప్రతి నెల తెల్ల రేషన్ కార్డులు ఉన్నవారికి రేషన్ బియ్యం ఇండ్ల దగ్గరే పంపిణీ చేయడం జరుగుతుందని అదేవిధంగా కొంతమంది రేషన్ బియ్యం అమ్మివేస్తున్నారని మా దృష్టికి రావడం జరిగిందని ఇకనుండి ఎవరైనా రేషన్ బియ్యం అమ్మిన ఎవరైనా కొన్న వారిపై క్రిమినల్ కేసులు బనాయించి రేషన్ కార్డు రద్దుచేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా మరి కొంతమంది తెల్ల రేషన్ కార్డులు ఇతరులకు తనక పెట్టుచున్నారని మా దృష్టికి రావడం జరిగిందని ఇకనుండి ఎవరైనా తెల్ల రేషన్ కార్డులు తనకా బెట్టిన అదేవిధంగా తనక తీసుకున్న వారిపై క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ఇకనుండి ఆఫ్లైన్ తీసివేయడం జరుగుతుందని అదేవిధంగా ఆన్లైన్లో లోనే రేషన్ ప్రతినెల పంపిణీ చేయడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు.

స్వాతంత్ర్య సమర యోధుడు,ఆదివాసీ ముద్దు బిడ్డ కామ్రేడ్ మర్రి కామయ్యకు ఘన నివాళులు

విశాలాంధ్ర-హుకుంపేట : స్వాతంత్ర్య సమర యోధుడు,ఆదివాసీ ముద్దు బిడ్డ కామ్రేడ్ మర్రి కామయ్య వర్ధంతి నీ ఆదివాసి గిరిజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. గిరిజన సంఘ ప్రధాన కార్యదర్శి టి క్రిష్ణరావు అధ్యక్షతనా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యదర్శి పాచి పెంట అప్పలనరసయ్య మండల కేంద్రంలో కామ య్యపేట జంక్షన్ లో ఉన్న మరి కామయ్య విగ్రహానికి పూలమాల చేసి ఘనంగా నివాళులు అర్పించారు. జోహార్ మర్రి కామయ్య జోహార్ జోహార్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అయన మాటాడుతూ కామయ్య,గంటన్నదొర, మల్లుదొర, అల్లూరి సీతారామరాజు, కామ్రేడ్ మర్రి కామయ్యలు దేశ స్వాతంత్ర్యం కోసం ప్రధాన భూమిక పోషించారు న్నారు. ఆదివాసుల హక్కులు చట్టాలపై ప్రభుత్వం చేస్తున్న దాడులను తిప్పి కొట్టడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో గిరిజన సమైక్య జిల్లా నాయకులు కూడా రాధ కృష్ణ, ఆదివాసి గిరిజన మహిళా సంఘం నాయకురాలు, ఎస్ హైమావతి డీఎల్ఓ నాయకు లు తడిగిరి సర్పంచ్ పి రంజిత్ కుమార్,గిరిజన ఉద్యోగుల సంఘం పూర్వపు అధ్య క్షులు కె కాంతారావు ఉపాధ్యాయులు నీలకంఠం, జగన్నాథం, సలీమ్, ప్రసాద్ కొండ బాబు, రాజారావు, పాల్గొన్నారు.

విద్యార్థులు స్మార్ట్ ఫోన్లు ఎక్కువగా ఉపయోగించడం తగ్గించండి

విశాలాంధ్ర-అనంతగిరి: యువత స్మార్ట్ ఫోన్ వినియోగం ఎక్కువ అవ్వడం వల్ల చదువు మీద దృష్టి పెట్టకుండా పక్కదారి పడుతున్నారని మండల జిల్లా పరిషత్ సభ్యులు డి గంగరాజు తెలిపారు. సోమవారం నాడు అనంతగిరి మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏవివి కుమార్, మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ వివో సిహెచ్ సంతోషి కుమారి సంయుక్తంగా కిషోర్ వికాసం సమ్మర్ స్పెషల్ కాంపియన్ కార్యక్రమం సోమవారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల జిల్లా పరిషత్ సభ్యులు డి గంగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చక్కనైన విద్యాభ్యాసం అభ్యసించి భవిష్యత్ తరాలకు బాటలు వెయ్యాలని తెలిపారు. ముఖ్యంగా ఈ ఆధునిక టెక్నాలజీలో యువత స్మార్ట్ ఫోన్ లకు బానిసై వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా యువత ప్రేమ దోమ అంటూ పలు ఆకర్షణలకు లోనై అనేక అనర్థాలు కొనితెచ్చుకుంటున్నట్లు ప్రస్తుతం కనబడుతుందనీ ప్రతి ఒక్కరూ బాధ్యతగా విద్యపై ధ్యాస పెంచి భవిష్యత్తులో తరాలకు బాటలు వెయ్యాలనే కోరారు. అదేవిధంగా నిషేధిత పదార్థాలైన గంజాయి, వంటి మత్తు పదార్థాలు జోలికి వెళ్లి జీవితం నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి సర్పంచ్ రూతు, మండల రెవెన్యూ అధికారి మాణిక్యం, విద్యాశాఖ అధికారి బాలాజీ, ఏ టి డబ్ల్యూ వెంకటరమణ, అనంతగిరి వైద్యాధికారి జ్ఞానేశ్వరి, ఐ సి డి ఎస్ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

చురుగ్గా మూగజీవుల దప్పిక తీర్చే నీటి తొట్టెల నిర్మాణం

- పాడి రైతులకు అండగా ప్రభుత్వం
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

విశాలాంధ్ర-కొయ్యూరు : వర్షాభావం, భూగర్భ జలాలు ఇంకుడు పోతూ బావులు, బోర్లు ఎండిపోతున్న తరుణంలో ప్రభుత్వం కల్పిస్తున్న మూగజీవులైన పశువులు, గొర్రెల వంటి వాటి వ్యద ను తీర్చేందుకు ఈ వేసవిలో అందిస్తున్న నీటి తొట్టెలు నిర్మాణం పట్ల గిరి రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు కొయ్యూరు మండలంలో నీటి తొట్టెల నిర్మాణ పనులు సర వేగంగా చేపడుతూ దాదాపు మంజూరైన వాటిలో 70 శాతం పూర్తి అయినట్టు ఎన్ ఆర్ జి ఎస్ అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి అప్పలరాజు తెలిపారు.ఈ మండలానికి 66నీటి తొట్టెలు మంజూరు కాగా వీటిలో ఒక్కొక్క గ్రామ పంచాయితీలో 2 చొప్పున నిర్మాణాలు చేపడుతున్నట్టు తెలిపారు. వీటిలో 21 తొట్టెలు పూర్తి కాగా ప్రస్తుతం 45 తొట్టె లు చాలా వరకు నిర్మాణ దశలో ఉన్నట్టు ఏపీఓ తెలిపారు. వీటిని ఉపాధి హామీ పథకంతో ఒక్కొక్కటి 33,757 రూపాయలతో నిర్మాణాలు చేపడుతున్నట్టు ఆయన తెలిపారు. రెండు వారాలు లోగా పూర్తి చేయుటకు లక్ష్యంగా ఆయా గ్రామాల్లో పనులు చేస్తున్నట్టు తెలిపారు. మండల పరిధిలో 45,500 పైగా అవులు, గేదెలు పశువులు,12 వేలకు పైగా గొర్రెలు, మేకలు ప్రాథమిక అంచనాలలో ఉన్నట్టు తెలిపారు. స్థానిక పంచాయతీలు వీటి నిర్వహణ భాధ్యత తీసుకోవాలని ప్రభుత్వ అదేశాలు ఉన్నట్టు ఏపిఓ అప్పలరాజు తెలియజేసారు. గ్రామాల్లో నిర్మిస్తున్న నీటి తొట్టెలు పూర్తి అయితే పాడి రైతులకు ఏంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు.

ఏపీ గిరిజన విలేకర్ల సంఘం ఆధ్వర్యం లో పులిహోర, మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ

విశాలాంధ్ర-హుకుంపేట: మండలం కేంద్రంలో ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవమైన శ్రీ మోదకొండమ్మ తల్లి జాతర రెండవ రోజు మహెూత్సవములు సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ గిరిజన విలేకర్ల సంఘం ఆధ్వర్యం లో పులిహెూర, మజ్జిగ ,మంచినీరు ప్యాకెట్స్ పంపిణీ కార్యక్రమం చేశా రు. ముందుగా స్థానిక మండల పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసినాయుడు,స్థానిక వైస్ ఎంపీపీ ఎస్ కొండలరావులు చేతుల మీదుగా ప్రారంభించారు. మండల ఏపీ టీ ఆర్ ఏ సేవ సంఘం ప్రతి ఏడాది నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగానే ఈ కార్యక్రమం స్థానిక మండల గిరిజన విలేకర్ల సేవ సంఘం నుండి అధిక సంఖ్యలో సంఘా సభ్యులు పాల్గొని కార్యక్రమా న్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో జిల్లా పౌర సమాచార శాఖ డి పి ఆర్ ఓ గోవిందరాజులు, సంధ్య, జిల్లా స్థాయి అధికార్లు, మండల స్థాయి అధికారులు, వివిధ ప్రాంతా ల నుంచి తరలివ చ్చిన భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డివి జన్ ఏపీటిఆర్ఏ అధ్యక్షులు సూర్యారావు, దేముడుబాబు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
తెలుగు జాతీయ దినపత్రిక
విలేకరులు కావలెను
విశాలాంధ్ర దినపత్రికకు
అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఈ క్రింది తెలపబడిన మండలాలకు విలేకరులు కావలెను. విశాలాంధ్రలో జర్నలిస్టుగా పనిచేయాలన్న ఆసక్తి గల వారికి అవకాశం కల్పించబడును.
కావాల్సిన ప్రాంతాలు :
డుంబ్రిగుడ. అడ్డతీగల
సంప్రదించవలసిన నెం :
డి.యర్రయ్య రెడ్డి, జిల్లా బ్యూరో చీఫ్
7989138129

మరణించిన వారికి అంతిమ సంస్కారాలు గౌరవ ప్రదంగా జరగాలి

లోతుగెడ్డ జంక్షన్ శ్మశాన వాటికలో బోరు నిర్మాణ పనులను ప్రారంభించిన జడ్పిటిసి సభ్యుడు బాలయ్య

విశాలాంధ్ర-చింతపల్లి: మరణించిన వారికి దహనం, ఖననం వంటి అంతిమ సంస్కార కార్యక్రమాలు గౌరవ ప్రదంగా నిర్వహించుకోవా లనే సదుద్దేశంతో స్మశాన వాటిక ల వద్ద సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. మండలంలోని పెద బరడ పంచాయతీ లోతుగెడ్డ జంక్షన్ గ్రామంలో ఆ పంచాయతీ సర్పంచ్ సమీడి గోపాల్ తో కలిసి గ్రామంలోని స్మశాన వాటిక వద్ద బోరు నిర్మాణ పనులను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరణించిన వారికి అంతిమ సంస్కారాలు గౌరవప్రదంగా నిర్వహించేందుకు కుల మతాలకతీతంగా అన్ని స్మశాన వాటికలలో కనీస మౌలిక సదుపాయాల కల్పనకు గత వైకాపా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు, ఆ సదుపాయాల కల్పనలో భాగంగా ఇప్పటికే మండల కేంద్రంలోని హిందూ, ముస్లిం, క్రైస్తవ శ్మశాన వాటికలకు లక్షలాది రూపాయల నిధులు వెచ్చించి సిమెంటు రహదారులు, ప్రహరీ వంటి సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. అదే క్రమంలో నేడు లోతుగెడ్డ జంక్షన్ స్మశాన వాటిక వద్ద బోరు నిర్మాణ పనులను ఆ పంచాయతీ సర్పంచ్ గోపాల్ తో కలసి ప్రారంభించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో వైకాపా నాయకుడు షేక్ నాగూర్, గ్రామస్తులు నమ్మి శ్రీను, పిండి రమణ, గొలుసు సురేష్, నక్క రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మెట్టగూడెం గ్రామాన్ని సందర్శించిన సీఐ దుర్గాప్రసాద్

విశాలాంధ్ర-మోతుగూడెం: చింతూ రు సిఐ తెల్లం దుర్గాప్రసాద్ సోమ వారం డొంకరాయి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మెట్టగూడెం గ్రామాన్ని సందర్శించి ప్రజలతో సమావేశం నిర్వహించారు. అనంతరం వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేలా కృషి చేస్తానని తెలిపారు. ఏఓబి పరిసర ప్రాంతాలలో మావోయిస్టుల యొక్క సంచారం ఉన్నట్లు సమాచారం వస్తుందని అందువల్ల ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని ఎవరూ కూడా మావోయిస్టులకు సహకరించకూడదని, ఒకవేళ మావోయిస్టులు వచ్చినట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని తెలిపారు. అనంతరం గ్రామస్తులకు బట్టలు దుప్పట్లు పంచారు. ఈ కార్యక్రమంలో డొంకరాయి పోలీస్ స్టేషన్ సిబ్బంది అయిన హెడ్ కానిస్టేబుల్స్ కే కళ్యాణ్, మొహిద్దిన్, కానిస్టేబుల్ పోశయ్య పాల్గొన్నారు.

ఉదయ్ కిరణ్ కు లాప్ ట్యాప్ అందజేసిన డిఆర్ఓ, ఇతర అధికారులు

విశాలాంధ్ర-పార్వతీపురం: సాలూరు మండలం శివరాంపురానికి చెందిన విభిన్న ప్రతిభావంతుడు అల్లు.ఉదయ్ కిరణ్ కు వికలాంగుల సంక్షేమశాఖ ద్వారా సుమారు రూ: 33 వేలు విలువైన ల్యాప్ ట్యాప్ ను జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత చేతుల మీదుగా సోమవారం పి.జి.ఆర్.ఎస్. సమావేశ మందిరంలో అందజేశారు.కడప జిల్లా డా.వై.యస్.ఆర్. ఆర్కిటెక్చర్ మరియు ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో మూడవ సంవత్సరం పెయింటింగ్లో డిగ్రీ చదువుతున్న ఎ.ఉదయ్ కిరణ్ మూగ, చెవుడుతో బాధపడుతు విద్యానభ్యసిస్తున్నాడు. తనచదువుకు, ఉపాధికి ల్యాప్ ట్యాప్ మంజూరు చేయాలని కోరగా, అతనికి సోమవారం ల్యాప్ ట్యాప్ ను అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రత్యేక ఉప కలెక్టర్ డా: పి.ధర్మారెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ శ్రీరామమూర్తి, వికలాంగుల సంక్షేమ శాఖ సీనియర్ అసిస్టెంట్ రమణ తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం నియోజకవర్గం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుల కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-బెలగాం: పార్వతీపురం నియోజకవర్గం జనసేనపార్టీ కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకులు చందక అనీల్ ఆధ్వర్యంలో పార్టీ క్రియాశీలక సభ్యుల కిట్లు పంపిణీ చేశారు. జనసేన నాయకులు, జన సైనికులు, వీర మహిళల కుటుంబాలకు అండగా ఉండేందుకు జనసేన పార్టీ అధినేత "పవన్ కళ్యాణ్" ప్రారంభించిన "5 లక్షల రూపాయల జీవిత భీమా" మరియు "50 వేల రూపాయల ప్రమాద భీమా" కు సంబంధించిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఐడి కార్డు ప్రశంసాపత్రంలను పార్టీ ఉమ్మడి విజయనగరం జిల్లా సీనియర్ నాయకులు పాలూరు బాబు క్రియాశీలక సభ్యులైన పార్వతీపురం మండల అధ్యక్షులు ఆగూరు మణి, నెయ్యిగాపుల సురేష్, గొర్లి చంటి, రాజాన రాంబాబు, చిట్లు గణేష్, గుంట్రెడ్డి గౌరీ, గుణాన నరేష్, పొట్నూరు రేవంత్, రెడ్డి నాగరాజు, వాహబ్, శంబాన రమేష్, పతివాడ వంశీ, గేదెల వంశీ, ప్రవీణ్ తదితరులందరికీ కిట్లు అందజేశారు. అనంతరం పార్వతీపురం నియోజకవర్గంలోనే అత్యధిక సభ్యత్వాలు చేసిన క్రియాశీలక సభ్యులు చందక అనీల్, ఆగూరు మణి, చిట్లు గణేష్, పాలూరు చాందినీని అభినందించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులను చట్టపరిధిలో పరిష్కారించాలి

జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నాడు జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి నిర్వహించారు. జిల్లానలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 14మంది అర్జీలను అందజేయగా, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు,భూ-ఆస్తి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకున్నారు. వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణచేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలు అయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని,తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయానికి పంపాలని అధికారులను ఆదేశించారు.ఈకార్యక్రమంలో ఎస్పీతో పాటు డిసిఆర్బీ ఎస్సైలు ఫక్రుద్దీన్, జగదీష్ నాయుడు,సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాలు ముమ్మరంగా తనిఖీ...

విశాలాంధ్ర-కురుపాం: ఆంధ్ర ప్రదేశ్-ఒరిస్సా-చత్తీస్ ఘడ్ బోర్డర్ లలో వరుస ఎన్కౌంటర్ లనేపధ్యంలో కురుపాం ఎస్ ఐ పి.నారాయణ రావు తన సిబ్బంది తో కలిసి మూలిగూడ జంక్షన్‌లో ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీఒక్కరూ అవసరమైన ధృవీకరణ పత్రాలను కలిగి ఉంటూ మోటార్ వెహికిల్ ట్రాన్సపోర్ట్ చట్టాలు ప్రకారం నడపాలని సూచించారు.

ఏజెన్సీ లో జిమ్ స్టార్స్ మెగా క్రికెట్ టోర్నీ ప్రారంభం

విశాలాంధ్ర-రంపచోడవరం: రంప చోడవరంలో జిమ్ స్టార్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా క్రికెట్ టోర్నమెం టును డీఎస్పీ సాయి ప్రశాంత్ ప్రారం భించారు. అనంతరం ఇరు జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకుని కొద్దిసేపు బ్యాటింగ్ చేసి నిర్వాహకులను ఉత్సాహపరిచారు. మొదటి మ్యాచ్ హరి లెవన్ సుబ్బారెడ్డి లెవన్ ల మధ్య జరగ్గా మొదట బ్యాటింగ్ చేసిన హరి లెవన్ 69 పరుగుల కు ఆలౌట్ అవ్వగా సుబ్బారెడ్డి లెవన్ ఆరు వికెట్లు నష్టపోయి విజయం సాధించింది. భోజనం అనంతరం జరిగిన రెండవ మ్యాచ్ లో జడ్డంగి గుంపనం పల్లి జట్ల మధ్య జరగ్గా మొదట బ్యాటింగ్ చేసిన జడ్డంగి 88 పరుగులు చేయగా తర్వాత బ్యాటింగ్ కు దిగిన గుంపనం పల్లి జట్టు 63 పరుగులే చేయడంతో జడ్డంగి జట్టు 25 పరుగులు తేడాతో విజయం సాధించింది. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు కుర్ల రాజశేఖర్ రెడ్డి, కాకి స్వామి, పిఆర్పి శ్రీను, పండా పోతు రాజు,వీర మహిళలు పండా వరలక్ష్మి, విశాలాక్షి , మాజీ సర్పంచ్ నిరంజని దేవి, శివ, రామారవు, సీనియర్ ఆటగాళుసుధాకర్, బాల నారాయణ, గౌస్, శ్రీను, మణి యుగంధర్, కిరణ్, నిర్వాహకులు ప్రశాంత్ అండ్ టీమ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై తహశీల్దార్ కు ఎపిటిఎఫ్ వినతి

విశాలాంధ్ర-కురుపాం: ఉపాధ్యాయ సమస్యలు పై రాష్ట్ర వ్యాప్తంగా ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో చేపడుతున్న దశలవారీగా పోరాటం లో భాగంగా సోమవారం కురుపాం తహశీల్దార్ రమణమ్మ కు ఉపాధ్యాయ సంఘం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలు లో 1-5మాత్రమే నిర్వహించాలని,6,7 తరగతులు నిర్వహించిన చోట్ల జిఓ నంబర్55ప్రకారం స్కూల్ అసిస్టెంట్ లను అదనంగా నియమించాలని ,పూర్వప్రాథమిక విద్య ను కొనసాగించాలని ,సిసిఎస్ ,జిపిఎస్ ,లను రద్దు చేయాలని, పన్నెండవ పిఆర్సీ అమలు చేయాలని , చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా వినతిపత్రాలను సమర్పించటం జరిగిందని తెలిపారు.

మున్సిపాలిటీ సమస్యలపై దృష్టి సారించండి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: స్థానిక మున్సిపాలిటీ సమస్యలపై జిల్లా అధికారులు దృష్టి సారించాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి కే. హేమలతకు కాంగ్రెస్ పార్టీ ఓ బి సి పార్వతిపురం మన్యం జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, మండల అధ్యక్షులు తీళ్ల గౌరీ శంకరరావు తదితరులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా మున్సిపాలిటీ పాలకవర్గ సమావేశాలు నిర్వహించ లేదన్నారు. అలాగే బడ్జెట్ సమావేశం కూడా నిర్వహించలేదన్నారు.దీంతో మున్సిపాలిటీలో ఆర్థికపరమైన అభివృద్ధి పనులకు ఆటంకం కలిగే అవకాశం ఉందన్నారు. మున్సిపాలిటీలో తాగునీటి సరఫరా వారానికి ఒకరోజు కుళాయిలు రావడం జరుగుతుందన్నారు.దీనివలన ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారన్నారు.చెత్త స్రాగ్రిగేషన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ తదితర కార్యక్రమాలు జరగటం లేదన్నారు. ఈ విషయంపై స్పందించిన జిల్లా రెవెన్యూ అధికారి తగు చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లను ఆదేశించారు.

అంగరంగ వైభవంగా శ్యామలాంబ అమ్మవారి పండుగలు జరగాలి

రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి

విశాలాంధ్ర-సాలూరు: సాలూరులో ఈ నెల 18 నుంచి 21వ తేదీ వరకు శ్యామలాంబ తల్లి అమ్మవారి పండుగలు అంగరంగ వైభవంగా జరగాలని రాష్ట్ర మహిళా,శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అధికారులను ఆదేశించారు. శ్యామలాంబ అమ్మవారి పండుగల నిర్వహణపై సోమవారం సాలూరు మునిసిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన సమన్వయ సమావేశంలో ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక, చైర్ పర్సన్ పి.ఈశ్వరమ్మ, వైస్ చైర్మన్ వి.అప్పల నాయుడుతో కలిసి మంత్రి సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 15 ఏళ్ల తరువాత జరుగుతున్న గ్రామ దేవత శ్యామలాంబ తల్లి పండుగలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని పేర్కొన్నారు. జాతరకు సుమారు 11లక్షల మంది వరకు భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, అందుకు తగిన విధంగా కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. జాతర ప్రారంభం నుంచి ముగిసే వరకు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగరాదని, అందుకు అవసరమైన పటిష్ట చర్యలు చేపట్టేలా సంబంధిత అధికారులు బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా పండగ మూడు రోజులు ఎక్కడా విద్యుత్ అంతరాయం ఉండరాదని, ప్రభుత్వపరంగా అందించాల్సిన సహకారాన్ని అందిస్తామని తెలిపారు. అయినప్పటికీ విద్యుత్ అంతరాయం వస్తే చూస్తూ ఊరుకోబోమని మంత్రి తేల్చిచెప్పారు. పెద్దఎత్తున భక్తులు హాజరుకానున్న నేపథ్యంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఉండేలా 900 మందితో పటిష్ట బందోబస్తు, బారికేడింగు ఏర్పాట్లుచేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అలాగే పండుగల రోజుల్లో కమాండ్ కంట్రోల్ రూమ్,సీసీ కెమెరాలు, డ్రోన్లతో నిరంతర పర్యవేక్షణ వుండాలని, ట్రాఫిక్, వాహనాల పార్కింగుకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. మండల ప్రత్యేక అధికారి, ఎంపీడిఓ, తహసీల్దార్, కమిషనర్, పోలీస్ అధికారులు సమన్వయం చేసుకొని కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారి, మునిసిపల్ కమిషనర్ సంయుక్తంగా 100 మంది పారిశుధ్య కార్మికులతో అన్ని ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే జిల్లాలో గుంతలు లేని రహదారులుగా తీర్చిదిద్దామని, అయినప్పటికీ పండగ దృష్ట్యా ఎక్కడైనా గుంతలు ఉంటే పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి అధికారులు గుంతలు లేకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. విశాఖ, విజయనగరంతో పాటు జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగిన విధంగా బస్సులను నడపాలని ఆర్.టి.సి అధికారులను మంత్రి ఆదేశించారు. ఆరు రహదారుల గుండా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, వాహనాల పార్కింగ్ కు ఐదు ప్రాంతాలను గుర్తించాలని అన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రానున్న సందర్భంగా తాగునీటి వసతి, మరుగుదొడ్ల సదుపాయాలు కల్పించాలని, ముఖ్యంగా పట్టణంలోని 29 వార్డులకు 25వ తేదీ వరకు మంచి నీటి సౌకర్యానికి అంతరాయం లేకుండా చూడాలని మునిసిపల్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం విడుదల చేసిన రూ. 2 కోట్ల నిధులతో మంచి నీటి ట్యాంకులు నిర్మాణాలు చేపట్టి ప్రజలకు తాగునీటిని అందించాలని స్పష్టం చేశారు. వేసవి దృష్ట్యా భక్తుల కొరకు ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటుచేసి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, చలివేంద్రాలు ఏర్పాటుచేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఎటువంటి అగ్ని ప్రమాదాలకు తావులేకుండా అగ్నిమాపక అధికారులు, మత్తు పదార్ధాలు, పానియాలు విక్రయాలు వంటివి లేకుండా ఎక్సయిజ్ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని అన్నారు. అధికారులకు అప్పగించిన బాధ్యత లను సక్రమంగా నిర్వహించి, పండుగలు సజావుగా జరిగేలా కృషిచేయాలని మంత్రి పిలుపు నిచ్చారు. దేవాలయానికి వచ్చే భక్తులకు ప్రత్యేక క్యూ లైన్లు, ప్రసాదం, మజ్జిగ, పిల్లలకు పాలు, దేవాలయం అలంకరణ తదితర ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆలయ ఈఓను ఆదేశించారు. ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక మాట్లాడుతూ శ్యామలాంబ అమ్మవారి పండుగలు సజావుగా జరిగేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయిస్తామని అన్నారు. తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, నిరంతర విద్యుత్, పారిశుధ్యం, భక్తుల కొరకు ప్రత్యేక క్యూ లైన్లు, వైద్య శిబిరాలు తదితర ఏర్పాట్లను ఆయా శాఖాధికారులతో సమావేశం ఏర్పాటుచేసి విధులు కేటాయిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సాలూరు మునిసిపల్ చైర్ పర్సన్ పి.ఈశ్వరమ్మ, వైస్ చైర్మన్ వి.అప్పలనాయుడు, జిల్లా దేవాదాయ శాఖాధికారి ఎస్. రాజారావు, శ్యామలాంబ అమ్మవారి దేవస్థానం ఈఓ టి. రమేష్, మండల ప్రత్యేక అధికారి శివన్నరాయణ, మునిసిపల్ కమిషనర్ డి.టి.వి.కృష్ణారావు, మండల తహసీల్దార్ ఎన్.వి. రమణ, ఎంపిడీఓ జి.పార్వతి, ఎస్డిపీఓ ఎం.రాంబాబు, జిల్లా ఎక్సయిజ్ అధికారి ఎం.రవి ప్రసాద్, జిల్లా గ్రామ పంచాయితీ అధికారి తమర్భ కొండలరావు, జిల్లా ఆర్డబ్ల్యుఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ ప్రభాకరరావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి బి.చంద్రశేఖర్, జిల్లా విపత్తుల స్పందన అధికారి కె.శ్రీనుబాబు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిలపై జెసి వ్యాఖ్యలు అభ్యంతరకరం

విశాలాంధ్ర- కురుపాం: మన్యం జిల్లా సచివాలయం పంచాయతీ కార్యదర్శి లతో ఇటీవల నిర్వహించిన సమీక్ష సమావేశం లో పంచాయతీ కార్యదర్శి విధులు పై చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరమని ,జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో పంచాయతీ కార్యదర్శి లు ఎంపీడీవో లకు వినతిపత్రాలు అందజేసే కార్యక్రమంలో భాగంగా సోమవారం కురుపాం ఎంపీడీవో జె ఉమామహేశ్వరి కి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జేసి పంచాయతీ కార్యదర్శులు ను కించపరిచే విధంగాచేసిన వ్యాఖ్యలు మనోభావాలు దెబ్బ తీసేవిధంగా ఉన్నాయని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి లకు ఇప్పటికే నిర్దేశించిన క్లస్టర్ లలో సర్వేలకు మాత్రమే పరిమితం చేయాలని, అదనపు పని భాధ్యత లేకుండా చేయాలని కోరారు.

రెవిన్యూ గ్రామసభ లో అభ్యంతరాల స్వీకరణ..

విశాలాంధ్ర-వై.రామవరం : మండలం లోని తోటకూరపాలెం గ్రామం లో సోమవారం తహసీల్దార్ వేణుగోపాల్ ఆద్వర్యం లో డీఎల్ఆర్ గ్రామసభ నిర్వహించారు.ఈ గ్రామసభలో పట్టా ముద్రణ తదితర అంశాలపై లబ్దిదారుల నుంచి అభ్యంతరాలను, దరఖాస్తులు స్వీకరించినట్లు తహసీల్దార్ వేణుగోపాల్ తెలిపారు.ఆయా అంశాలపై వారికి అవగాహన కల్పించారు.కార్యక్రమం లో వీఆర్వోవీఆర్ఏ లు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్ వినతులు పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత

విశాలాంధ్ర-పార్వతీపురం : ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన అర్జీల పరిష్కారమే ధ్యేయంగా జిల్లా అధికారులు పనిచేయాలని జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత తెలిపారు. జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని, పరిష్కా రంలో అర్జీలు రీఓపెన్ కారాదని అధికారులను కోరారు. కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉప కలెక్టర్ డా. పి.ధర్మచంద్రా రెడ్డి భాగస్వామ్యమై 98 మంది అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల నుంచి వచ్చిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలని, నాణ్యత గల ఎండార్స్ మెంట్ అందజేయాలని తెలిపారు.ఈకార్యక్రమంలో వెలుగు, ఐసీడిఎస్ పీడీలు వై. సత్యంనాయుడు,డా.టి.కనక దుర్గ, వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి డా. టి.జగన్మోహనరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాబర్ట్పాల్,జిల్లా బిసీ సంక్షేమ అధికారి ఇ.అప్పన్న, పలువురు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హడావిడిలో మీరు చేతులు కడుక్కోవడం లేదా? అయితే రోగాలు దరిచేరినట్టే!.....

ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా అవగాహన కల్పించిన డాక్టర్ జగన్మోహన్

విశాలాంధ్ర-బెలగాం/గరుగుబిల్లి : వ్యాధుల వ్యాప్తిని నిరోధించడంలో, ప్రజారోగ్యాన్ని సంరక్షించడంలో చేతుల పరిశుభ్రత ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని ఆరోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు పేర్కొన్నారు. ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా గరుగుబిల్లి మండలం ఉల్లిభద్ర గ్రామంలో వైద్య బృందంతో కలిసి సోమవారం అవగాహన కార్యక్రమ%శీ% చేపట్టారు. చేతుల శుభ్రత ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, చేతులు కడిగే పద్ధతులను స్వయంగా చేసి చూపిస్తూ అక్కడ ప్రజలచే చేయించారు. కార్యక్రమంలో డాక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ రోజువారీ పనులతో బిజీగా ఉంటున్న ప్రస్తుత జీవన విధానంలో ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి సారించడం అవసరమని, అందుకు చేతుల పరిశుభ్రత ప్రధానమని తెలిపారు. చేతులు చూడటానికి శుభ్రంగా ఉన్నప్పటికీ కంటికి కనబడని క్రిములు ఉంటాయని, అవి మనల్ని అనారోగ్యానికి గురిచేస్తాయన్నారు. చేతులను సబ్బుతో కడిగేటప్పుడు ఖచ్చితంగా హ్యాండ్ వాష్ పద్ధతులను అవలంబించాలని, అప్పుడే రోగకారక క్రిములు నశిస్తాయన్నారు. ముఖ్యంగా వంటచేసే ముందు, ఆహారం తినే ముందు, కాలకృత్యాలనంతరం చేతులు కడుక్కోవడం తప్పనిసరని అన్నారు. పిల్లలను ఎప్పటికపుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. దగ్గు, తుమ్ము వచ్చేటప్పుడు చేతులను అడ్డు పెట్టారాదని రుమాలు లేదా మోచేతిని అడ్డం పెట్టుకోవాలన్నారు. కరచాలనం ద్వారా రోగకారక క్రిములు ఒకరి నుండి ఒకరికి వ్యాప్తి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ఎస్. సంతోష్ కుమార్, ఎపిడెమిక్ ఈఓ సత్తిబాబు, వైద్య సిబ్బంది మాలతి, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

10వ తరగతి ప్రత్యేక శిక్షణ తరగతులను పర్యవేక్షించిన ఏపీవో

విశాలాంధ్ర-సీతంపేట: ఐటీడీఏ పరిధిలో,ఏప్రిల్ నెలలో విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో 10వ తరగతి పరీక్షలలో తప్పిన విద్యార్థుల కోసం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి యశ్వంత్ కుమార్ రెడ్డి ఆదేశాలు మేరకు బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల మరియు బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల సీతంపేటలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ తరగతులను ఏపీఓ చిన్న బాబు పర్యవేక్షించి తరగతులు జరుగుతున్న తీరును పరిశీలించారు. సూక్ష్మ పరీక్షల నిర్వహణకు తగు సూచనలు ఇచ్చారు .ఈ శిక్షణా తరగతులను చక్కగా సద్వినియోగం చేసుకొని మే 19 నుంచి జరగబోయే పరీక్షల్లో బాగా రాసి ఉత్తీర్ణవ్వాల్సిందిగా ఆకాంక్షించారు వీరితో పాటు ప్రధానోపాధ్యాయులు శ్రీ చంద్రరావు వసంతలక్ష్మిలు, విషయనిపుణులు ఉన్నారు.

గ్రామాల్లో గంగాలమ్మ పండుగలు ప్రారంభం

విశాలాంధ్ర-వై.రామవరం : మండలం లో సోమవారం నుండి గ్రామ దేవత గంగాలమ్మ అమ్మవార్ల పండుగలు ప్రారంభించారు. తొలుతగా పైడిపుట్ట గ్రామం నుండి అమ్మవారి ఘటము ను ఊరేగింపు గా వచ్చి వై.రామవరం వారపు సంత లో ఊరేగించారు.గిరిజనులు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి పూజలు జరిపారు.

జలజీవన్ మిషన్‌ను పూర్తి స్థాయిలో అమలు పరచాలి

అభ్యుదయ రైతు,వాటర్ రిసోర్సెస్ పర్సన్ ఖండాపు ప్రసాదరావు

విశాలాంధ్ర-పాలకొండ: యావత్ మానవాళికి జలమే జీవనాధారం,4 రోజులు ఆహారం లేకపోయినా పరవాలేదు.కాని 4 గంటలు నీరు తాగకపోతే మనిషి జీవించడు.గ్రామీణ ప్రాంతంలో ప్రతి ఇంటికీ 55 లీటర్ల తాగునీరు అందించేందుకు 2011లో స్వాతంత్ర్య దినోత్సవ రోజున ప్రధాని నరేంద్రమోదీ జలజీవన్ మిషన్ ద్వారా తాగునీరు సరఫరా చేస్తామని ప్రకటించారు.దేశంలో 17.87 కోట్ల కుళాయి కనెక్షన్లకు గాను 14.6 కోట్ల కుళాయి కనెక్షన్లు లేవని గ్రహించారు. 8.07 కోట్ల అంచనాలతో ప్రాజెక్టును చేపట్టారు.దీన్ని 2026 నుంచి 2028 వరకు పొడిగించారు.డీఎఫ్సీ మాత్రం1.51 కోట్లు సరిపోతుందని తెలిపారు.దీని వల్ల జలజీవన్ మిషన్ 46 శాతం కోత పడుతుంది. దీని వల్ల కొన్ని రాష్ట్రాలకు నష్టం వాటిల్లే పరిస్థితి ఉంది.దీన్ని కొనసాగించాలంటే ఆర్థిక మంత్రిత్వ శాఖ క్యాబినెట్ కమిటీలతో సంప్రదించాలి.7.89 కోట్లు కోరితే 3.6 కోట్లుతో సరిపెట్టుకోమని చెబుతుంది. దీనివల్ల జలజీవన్ మిషన్ ఫండ్స్‌లో 46 శాతం కోత విధిస్తుంది.గత రెండు సంవత్స రాల క్రితం పాలకొండ మండలం పీఆర్ రాజుపేటలో జలజీవన్ మిషన్ గురించి పైపులు వేశారు. అవి నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. దీనిపై స్థానిక శాసనసభ్యులు జయకృష్ణ తో సంప్రదిస్తే ఎన్నికల కోడ్ ఉందని కోడ్ ముగిసిన తరువాత పనులు ప్రారంభిస్తామని చెప్పారు.ఈ వేసవిలో అయినా జలజీవన్ మిషన్ ప్రారంభించి పిఆర్ రాజుపేట తదితర గ్రామప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని అభ్యుదయ రైతు ఖండాపు ప్రసాదరావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయకృష్ణను విజ్ఞప్తి చేశారు.

సర్కారు బడులను కాపాడుకుందాం

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిద్దాం...

ఏపీటీఎఫ్ మహా ధర్నా

విశాలాంధ్ర-పాలకొండ: ప్రస్తుత ప్రభుత్వం విద్యావ్యవస్థపై అనుసరిస్తున్న విధానాలను తిప్పి కొట్టి ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించుకునే విధంగా ఉద్యమం చేసి ప్రభుత్వానికి కళ్ళు తెరిపించాలని ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు అనంతరం తాసిల్దార్ ఆర్, బాలమురళీకృష్ణ ఉపాధ్యాయ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ మండల శాఖ నాయకులు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలంటే ఒకటి నుండి ఐదు తరగతిలలో మోడల్ ప్రాథమిక పాఠశాల లేదా బేసిక్ ప్రాథమిక పాఠశాలలనే కొనసాగించాలి ఎప్పటికీ ఉనికిలో ఉన్న ఆరు నుంచి పది లేదా 12 తరగతుల ఉన్నత ఉన్నత పాఠశాలలను యధావిధిగా కొనసాగించాలని, ప్రాథమిక పాఠశాలకు పూర్వ ప్రాథమిక విద్యను అనుసంధించాలి అనే తదితర అంశాలపై మరియు పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయులకు రావలసిన డిఏ బకాయిలను తక్షణమే ప్రకటించాలని సిపిఎస్ జిపిఎస్ రద్దు చేయాలని తదితర అంశాలపై ప్రభుత్వం చిత్తశుద్ధితో స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు,మే 9 వ తేదీ నాడు జిల్లా కేంద్రాలలో కార్యాలయాల ఎదుట ధర్నా చేయడం జరుగుతుందని అనంతరము మే 14వ తేదీన రాష్ట్రస్థాయి ధర్నాలను చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు సొనపు వాసుదేవరావు గోగుల సూర్యనారాయణ ఆర్ ధనుంజయ రావు గణేషు బివి రమణ డి ఉమామహేశ్వరరావు ఏ నాగరాజు జి రామ్ మోహన్ రావు రమేషు చంటిబాబు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బగ్గందొరవలసలో కంతపోలమ్మతల్లి గ్రామదేవత పండగ ప్రారంభం



విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని బగ్గందొరవలస గ్రామంలో కంతపోలమ్మతల్లి గ్రామదేవత పండుగ సోమవారం నాడు ప్రారంభమైనది.మూడు రోజులపాటు పండగను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.పండగలో ప్రధానంగా సిరిమాను రథంతోపాటు వలు సాంస్కృతిక కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించేందుకు కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. గ్రామంలో ప్రతిఇంటి నుండి కనీసం లక్ష రూపాయలు ఖర్చు చేసేందుకు సిద్ధపడ్డారు. పెద్దఎత్తున గొర్రెలు, కోళు కొనుగోలుచేసి ఆడపిల్లలను, బంధువులను, స్నేహితులను పండగకు పిలుపులు చేశారు. ఇదిలాఉండగా కంతపోలమ్మతల్లి గ్రామదేవతను సోమవారంనాడు పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర దర్శించుకున్నారు. అమ్మవారి ఘటాలను దర్శించుకొని, వాటిలో పండ్లు, పుష్పాలు సమర్పించి పూజలు చేశారు. గ్రామ దేవత కమిటీకి తనవంతు విరాళంగా రూ. 20,000/లు నగదును అందజేశారు. గ్రామ పెద్దలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులతోమాట్లాడారు. పండుగను సక్రమంగా చేసుకోవాలని, ఎటువంటి గొడవలు లేకుండా చూడాలని కమిటీ సభ్యులను కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

మొండెం ఖల్ లో జనసేన కిట్లు పంపిణీ

విశాలాంధ్ర -కురుపాం: మండలం లోని మొండేంఖల్లు పంచాయతీలో జనసేన నాయకులు నేరేడు బల్లి వంశీ ఆధ్వర్యంలో సోమవారం జనసేన కిట్టు లు పంపిణీ చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీఒక్క కార్యకర్త క్రియాశీలకంగా గ్రామ స్థాయిలో పనిచేస్తూ నిత్యం ప్రజాసమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు గండిమని అజయ్, డోలు శివప్రసాద్, గుల్ల తిరుపతి రావు, నాయుడు, నరేష్, సంకు, బిడ్డిక. సురేష్ మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

అనుమానిత ప్రాంతాల్లో ముమ్మర తనిఖీలు

విశాలాంధ్ర -పార్వతీపురం రూరల్: మండల పరిధిలో అనుమానిత ప్రాంతాల్లో రూరల్ ఎస్ఐ సంతోషి తన సిబ్బందితో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎక్కడికక్కడ వాహన తనిఖీలు, ఆటోలు, కార్లు క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా ఒరిస్సా ప్రాంతం నుంచి రాష్ట్రానికి వచ్చే మార్గంలో ప్రతి వాహనాన్ని పరిశీలించారు. ఇందులో భాగంగా పలు లాడ్జిలను పోలీస్ జాగిలాలతో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. శాఖా పరంగా ఉన్నతాధికారుల సూచనల మేరకు అనుమానిత ప్రాంతాలతో పాటు అనుమానత వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచి తనిఖీలు చేపట్టినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనబడితే తక్షణమే సమాచారం ఇవ్వాలని అలాగే ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులకు ఇల్లులు అద్దెలకివ్వడం వంటివి చేయకూడదని ఈ విషయంలో పూర్తి వివరాలు సేకరించిన తర్వాతే ఇల్లులు, లాడ్జిలు అద్దెకివ్వాలని ప్రజలను కోరారు.

బల్లకృష్ణాపురంలో వృద్ధురాలి దారుణ హత్య?

అనుమానాస్పద కేసుగా నమోదుచేసిన పోలీసులు

విశాలాంధ్ర - సీతానగరం: మండ లంలోని బల్లకృష్ణాపురం గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి దాటాక వృద్ధురాలు బొత్స రవణమ్మ(70) నుపడుకున్న సమయంలో హత్యచేసి ఇంట్లో బీరువాలోఉన్న బంగారం, డబ్బులు దోచుకుపోయినట్లు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. పోలీసులుమాత్రం అనుమానాస్పద కేసుగా నమోదుచేసి దర్యాప్తును వేగవంతంగా చేస్తున్నారు. వివరాలు పరిశీలిస్తే మండలంలోని బల్లకృష్ణాపురం గ్రామానికి చెందిన బొత్స రవణమ్మ తనఇంట్లో ఒంటరిగా పడుకోగా, తన కుమార్తె చొంగలి లక్ష్మి వేరేఇంట్లో పడుకున్నట్లు తెలిసింది. సోమవారం ఉదయం కుమార్తె చొంగల లక్ష్మి వచ్చి తల్లిని లేపగా ఆమె లేవకపోవడంతో కేకలు వేయగా చుట్టుపక్కలనుండి మహిళలు విచ్చేసి చూడగా ఆమె చనిపోయినట్లు నిర్ధారించారు. వృద్ధురాలు కావడంతో చనిపోయి ఉంటుందని భావించి దూర ప్రాంతంలో పిల్లలు,మనుమలు, కుటుంబ సభ్యులు ఉండడంతో వారు వచ్చేంతవరకు శవాన్ని ఉంచేందుకు బొబ్బిలి నుండి ఫ్రీజర్ ను తెప్పించారు. దానిలో శవాన్నివేసి పసుపురాసి ఉంచారు. ఇంతలో అంత్యక్రియలు ఖర్చులకోసం, ఇతర ఖర్చులకోసం డబ్బులను అడగగా, డబ్బులు కోసం బీరువాతాళం చూడగా కనిపించలేదని,ఇంతలో వేరేఇంటి బీరువా తాళం తెచ్చి బీరువాని తెరవగా దానిలో దాచిన డబ్బులు బంగారం లేకపోవడంతో ఆమె ఆవేదన చెందారనీ గ్రామస్తులు తెలిపారు. దీంతో మృతిచెందిన వృద్ధురాలను చూడగా ఆమెకు ముఖంపై పలు చోట్ల అనుమానగాయాలు కనిపించినట్లు గ్రామస్తులంతా గుర్తించారు. ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా గుసగుసలాడుకోవడంతో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. పార్వతీపురం సిఐ గోవిందరావు, ఇంచార్జి ఎస్ఐ నీలకంఠము, క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ , వివిధ దర్యాప్తు బృందాలు చేరుకున్నాయి. అన్ని కోణాల్లో కేసును విచారణ చేస్తూ దర్యాప్తు చేస్తున్నారు. వివరాలు నమోదు చేసిన తర్వాత, మృతదేహానికి సంబంధించి ఫోటోలు తీసి, గ్రామంలో శవపంచనామాను నిర్వహించి పార్వతిపురం జిల్లా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తరలించారు.సిఐ ,ఎస్ఐలు దగ్గరుండగా పార్వతీపురం వైద్యాధికారి పోస్టుమార్టంను చేయించారు. పోస్టుమార్టం పూర్తయిన తర్వాత సోమవారం సాయంత్రం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. మృతిచెందిన బొత్స రవణమ్మ కుమార్తె చొంగలి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును అనుమానస్పద మృతిగా నమోదు చేసినట్లు సిఐ గోవిందరావు తెలిపారు. అనుమానస్పద కేసుగా నమోదుచేసి దర్యాప్ చేస్తున్నట్లు ఏఎస్ఐ లంక శ్రీనివాసరావు తెలిపారు.కేసుదర్యాప్తును అన్ని కోణాల్లో చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ అదే సాలతో సిఐతో పాటు సీతానగరం ఇంచార్జ్ ఎస్ఐ నీలకంఠం, బలిజిపేట ఎస్సై సింహాచలం, వివిధ టీమ్లు కలిసి కేసును దర్యాప్తు చేస్తున్నారు. పలువురు అనుమానితులను కూడా విచారిస్తున్నట్లు తెలిసింది. మృతురాలికి ముగ్గురు కొడుకులు, ఒక కూతురున్నారు. ..

చైర్ పర్సన్ గా మల్లేశ్వరి...

విశాలాంధ్ర -పాలకొండ/వీరఘట్టం...పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నగర పంచాయతీ చైర్మన్ గా రెండవ వార్డు కౌన్సిలర్ ఆకుల మల్లేశ్వరి సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. మల్లేశ్వరి ని పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ పుష్పగుచ్చం% అందించి అభినందించారు.టిడిపి అగ్ర నాయకుడు పల్లా కొండలరావు,పాలకొండ ఎంపిపి బొమ్మాలి భాను,కౌన్సిలర్ గంగునాయుడు,ఆడపా బాబ్జి,కర్నేనా అప్పలనాయుడు బిజెపి నాయుకులు టంకాల దుర్గారావు,కమీషనర్ రత్నరాజు,సిబ్బంది ఆమె కు అభినందనలు తెలియజేశారు అధిక సంఖ్యలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆవేదన

విశాలాంధ్ర -కొమరాడ: జాయింట్ కలెక్టర్ వ్యాఖ్యలపై కొమరాడ మండల పంచాయతీ కార్యదర్శి సంఘం ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశం అనంతరం పంచాయతీ కార్యదర్శులు సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో కి ఏ మల్లికార్జున్ రావు కి వినతి పత్రం అందజేశారు అలాగే పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ అధికారి వారికి పంచాయతీ కార్యదర్శులకు గ్రామ సచివాలయాల పర్యవేక్షణపై ఉన్న అధికారాలపై స్పష్టత కోరుతూ వినతిపత్రం అందజేసినట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు.జిల్లా అధికారుల నుండి గ్రామ సచివాలయాల పర్యవేక్షణపై ఉన్న అధికారాలు పై స్పష్టత వచ్చేవరకు గ్రామపంచాయతీ విధులు మరియు సచివాలయ పరిధిలో మాకు కేటాయించిన క్లస్టర్ పరిధిలోని పనులు మాత్రమే నిర్వహిస్తామని తెలిపారు. పంచాయతీల అభివృద్ధికి కష్టపడి పనిచేస్తున్న కార్యదర్శులపై ఉన్నత అధికారులు ఒత్తిళ్లు చేసిన వ్యాఖ్యలు సరైనవి కాదని అన్నారు. వ్యక్తిగతంగా దూషించడం మాట్లాడటం పై ఉద్యోగం అంతా తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మనమిత్ర వాట్సాప్ సేవలు

విశాలాంధ్ర-వీరఘట్టం: వాట్సాప్ లో హాయ్ అంటే మన మిత్ర కార్యక్రమంలో భాగంగా ప్రజల చేతిలో ప్రభుత్వ సేవలు పొందవచ్చునని ఎంపీడీవో బి వెంకటరమణ ప్రజలను కోరారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మన మిత్ర ప్రజల చేతిలో ప్రభుత్వ సేవల కార్యక్రమంలో మాట్లాడారు. 250 రకాలైన సర్వీసులను వీటి ద్వారా అర్జీదారులకు సర్వీసులను అందజేయడం జరుగుతుందని, వీటిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలన అధికారి డి వెంకటరమణ, డిప్యూటీ ఎంపీడీవో టి వెంకట రమణమూర్తి, సీనియర్, జూనియర్ సహాయకులు వి శ్రీనివాసరావు ,ఏ శ్రీకాంత్, టైపిస్టు మూర్తి, పి భాస్కరరావు, ఉమామహేశ్వర ,తదితరులు పాల్గొన్నారు.

16న జరిగే ఆదివాసి హక్కుల గర్జన సభ ను జయప్రదం చేయండి

ఆదివాసి సంక్షేమ పరిషత్

విశాలాంధ్ర-ఎటపాక : మే 16న జరిగే ఆదివాసి హక్కుల గర్జన సభ ను జయప్రదం చేయలని ఆదివాసి సంక్షేమ పరిషత్ పిలుపునిచ్చింది. సోమవారం ఎటపాక మండలం లోనీ ధమక్కగూడెం లో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించే ఆదివాసి హక్కుల గర్జన బహిరంగ సభను జయప్రదం, చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా మండలం కన్వీనర్ గుండి లక్ష్మణ్ మాట్లాడుతూ ఆదివాసులకు ఉద్యోగ భద్రత కోసం 5వ షెడ్యూల్ ప్రాంతంలో ఉద్యోగ నియమాకాల కోసం లోకల్ క్యాడర్ పోస్టులను స్థానిక ఆదివాసి నిరుద్యోగ అభ్యర్థులతోనే భర్తీ చేసే విధంగా ఏజెన్సీ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం చేసిన తర్వాతనే మెగా డీఎస్సీ 2025 నియామకాలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. లేని పక్షంలో మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీ పోస్టులను మినహాయించి ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీ "ప్రకటించి ఆదివాసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు . ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ఎంతో త్యాగం చేసి భూములు ఇచ్చిన ఆదివాసి నిర్వాసితులకు భూమికి భూమి, 2013 భూ సేకరణ చట్టం ప్రకారం గా నష్టపరహారం చెల్లించాలని , ఆర్.ఆర్ ప్యాకేజీ పూర్తిగా చెల్లించాలని అదేవిధంగా అమరావతి రైతులకు ఇచ్చినట్టే నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని, కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు. మండల కన్వీనర్, వెంకటమ్మ,, కుంజ నాగేశ్వరరావు, సోడే నాగమణి, నరసింహారావు, రుక్మి , సూత్రు వెంకటలక్ష్మి, భద్రమ్మ,తదితరులు పాల్గొన్నారు.

బీసి మహిళలకు కుట్టు మిషన్ల పథకం పేరుతో కోట్ల రూపాయల కుంభకోణం...

వైసిపి బిసి సెల్ పార్వతీపురం నియోజకవర్గ అధ్యక్షులు గొర్లి మాధవరావు ఆరోపణ

విశాలాంధ్ర -బెలగాం: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్థికంగా బలహీన వర్గాలైన లక్ష మంది బిసి మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు మరియు శిక్షణ ఇచ్చి వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తానని ఇచ్చిన హామీని అడ్డం పెట్టుకుని ఆ ప్రభుత్వంలో ముఖ్య నేత ఆశీస్సులతో బిసి మహిళలకు కుట్టు మిషన్లు, శిక్షణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వంలో బిసిలకు కేటాయించిన నిధులను ఖజానాకు కన్నం పెట్టి ఈ పథకం పేరుతో కూటమి ప్రభుత్వ పార్టీ పెద్దలు ఆదిలోనే కోట్ల స్కాం తో రాష్ట్రాన్ని దివాలా తీసే విధంగా రాష్ట్ర ఖజానాను, బిసి వర్గాల నిధులను పెద్ద ఎత్తున దోపిడీకి సిద్ధమైన తీరు పెద్ద కుంభకోణమేనని వైఎస్సార్ సిపి బిసి సెల్ పార్వతీపురం నియోజకవర్గ అధ్యక్షులు గొర్లి మాధవరావు ఆరోపించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ దాదాపు 257 కోట్ల రూపాయలు బిసి మహిళలకు కుట్టు మిషన్లు పథకం ద్వారా దాదాపు 167 కోట్ల రూపాయలు బిసిల నిధులను దోపిడీ దారులకు చేరేలా ఈ పథకం రచించారని ఇది ముమ్మాటికి కూటమి ప్రభుత్వం వైఫల్యం, నిర్లక్ష్యానికి నిలువుటద్దమని ఆరోపించారు. బిసి మహిళలకు ఇచ్చే కుట్టు మిషన్లు మరియు శిక్షణలో దోపిడీయే కాకుండా, స్కీం అంచనాలను అమాంతం పెంచేసి తక్కువ కోట్ చేసిన సంస్థను కాదని ఎక్కువ కోట్ చేసి సిండికేట్ గా మారిన రెండు కంపెనీలకు పెద్ద పీత వేస్తూ టెండర్ల దశ నుంచే పలు అక్రమాలు జరిగాయన్నారు. అలాగే మొబిలైజేషన్ అడ్వాన్స్ పంచుకునే ఎత్తుగడలు నుంచి అరకొరగా శిక్షణా కేంద్రాలు, మహిళలకు కుట్టు మిషన్లు, శిక్షణలు ఇవ్వకుండానే ఇచ్చినట్లు చూపుతున్న వైనం వెలుగులోకి వస్తున్నాయని ఈ విధంగా ఎన్నెన్నో అవకతవకలకు అవకాశం కల్పించారన్నారు. రాష్ట్రంలోని బిసి కార్యకర్తలు, బిసి మహిళా సంఘాలు, కార్యకర్తలు ఈ దోపిడీకి అడ్డకట్టవేసి, రాష్ట్ర ప్రభుత్వ బిసిల నిధులను దుర్వినియోగం కాకుండా చూడాలని కోరారు. అలాగే రాష్ట్రంలోని మహిళా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లకు వెళ్లి, అక్కడ ఉన్న మహిళలకు ఈ మోసపూరిత అవకతవకలను తెలియపరచి, వాటికి అడ్డుకట్ట వేసేందుకు వారిని చైతన్యం చేయాల్సిన బాధ్యత అందరిదీ అని కావున వైఎస్ఆర్ సిపి బిసి కార్యకర్తలందరూ పెద్దఎత్తున ఈ స్కాంపై నిఘా వహించి, ఎప్పటికప్పుడు అవకతవకలపై వచ్చిన కొత్త సమాచారాన్ని పార్టీకి చేర్చవలసిన బాధ్యత రాష్ట్ర ఖజానాను కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉందన్నది గుర్తుంచుకోవాలని అన్నారు.

ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉపాధి కూలీల నిరసన

విశాలాంధ్ర-మక్కువ : మండలంలో ఉపాధి హామీ పథకం అధికారుల వ్యవహరిస్తున్న తీరుకు నిరసిస్తూ మన్యం జిల్లా మక్కువ మండలం, ఏ వెంకంపేట గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు స్థానిక ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించి సోమవారం నాడు ఆందోళన చేపట్టారు. గత పదిహేను 20 ఏళ్లగా పనిచేస్తున్న వారిని కాదని ఇటీవల కొత్తగా వచ్చిన వికలాంగులు పింఛను పొందుతున్న 60 ఏళ్ళు పైబడిన వ్యక్తితో పాటు మరి కొంతమందికి లాగిన్ ఇవ్వడంపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ మక్కువ ఎంపీడీవో కార్యాలయంలో ఆందోళన చేపట్టారు. గ్రామంలో గల 14 గ్రూపులు ఉండగా. అందులో రెండు గ్రూపులు మినహా మిగిలిన 12 గ్రూపులకు చెందిన వేతన దారులు సోమవారం ఉదయం 10:30 గంటల సమయంలో ట్రాక్టర్ల పై ఆటోలు పై ఉపాధి పనులు చేస్తున్న ప్రదేశం నుండే ఎంపీడీవో కార్యాలయానికి చేరుకొని తమకు జరుగుతున్న మేటీల వ్యవహారంపై ఆందోళన చేపట్టారు . ఆ సమయంలో ఎంపీడీవో లేకపోవడంతో ఉపాధి హామీ పథకం ఏపీవో శంబంగి ఈశ్వరమ్మ , ఈసీ వెంకటలక్ష్మి కార్యాలయంలో ఉండడంతో వారితో ఉపాధి కూలీలు తీవ్రవాగ్వావాదానికి దిగారు. తామంతా ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఎన్నుకున్న మేటీలను కాదని , కొత్తగా గ్రూపులు ఏర్పాటు చేసిన కొంతమందికి మస్తార్లు వేసేందుకు లాగిన్ ఇవ్వడం వెనక ఆంతర్యం ఏమిటని.? దీని వెనుక ఎవరు ఉన్నారో తమకు ఇక్కడే చెప్పాలని మొండికేసి ఏపీఓతో వాగ్యువాదానికి తలబడ్డారు. కనీస అవగాహన లేని వారికి లాగిన్ ఇవ్వడంతో వారు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారు. ఈ కారణంగా కష్టపడి పని చేసినప్పటికీ మస్తర్లు సక్రంగా వేయకపోవడంతో తాము నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేమని ప్రశ్నిస్తే.? మీ దిక్కున్న చోట చెప్పు కొండని సదరు వ్యక్తులు దురుసుగా ప్రవర్తిస్తున్నారు. దీనికంతటికి మీరే కారణం అంటూ ఏపీఓన శంబంగి ఈశ్వరమ్మ నిలదీశారు. ఇకమీదట తామే స్వయంగా వచ్చి మస్తర్లు వేయడం జరుగుతుందని ఏపీవో తెలిపినప్పటికీ ఉపాధి కూలీలు శాంతించలేదు. ఇంతలో 11:45 గంటలకు ఎంపీడీవో డిడి స్వరూపురాణి కార్యాలయానికి రావడంతో ఉపాధి కూలీలు తమ సమస్యను ఆమె ముందుంచారు. తమకు జరిగిన అన్యాయంపై ఎంపీడీవో కి ఉపాధి కూలీలు వివరించారు. తమంతా ఏకగ్రీవంగా తీర్మానించుకొని మేట్లును ఎన్నుకోవడం జరిగింది. సదరు తీర్మాన పత్రాలు ఏపీఓ కి ఇవ్వడం జరిగిందని ఉపాధి కూలీలు ఎంపీడీవోకి తెలిపారు. అయినప్పటికీ ఏపీవో కావాలని తమ మేట్లుకు లాగిన్లు ఇవ్వకుండా , తమ గ్రూపులకు సంబంధం లేని వ్యక్తులకు లాగిన్ ఇచ్చి తమని ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఇందుకు స్పందించిన ఎంపీడీవో సదరు తీర్మాన పత్రాలు తమకు అందజేయాలని ఏపీవో శంబంగి ఈశ్వరమ్మ కు సూచించారు. సదరు తీర్మాణ పత్రాలు పరిశీలించిన పిదప నిబంధనల ప్రకారం రెండు రోజుల్లో చర్యలు చేపట్టడం జరుగుతుందని , వారి నుంచి లాగిన్ తీసుకోవడం జరుగుతుందని ఎంపీడీవో హామీ ఇవ్వడంతో ఉపాధి కూలీలు ఆందోళన విరమించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఏ వెంకంపేట ఎంపీటీసీ దొడ్డి సాయిబాబా తో పాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనడం విశేషం.

ఆపదలో ఉన్న పాత్రికేయులకు తోటి పాత్రికేయులే అండ

కనీస వేతనం లేని పాత్రికేయులకు ప్రమాదాలు సంభవిస్తే ఆ కుటుంబ పరిస్థితి అగమ్య గోచరమే. ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి వన రాజు

విశాలాంధ్ర-చింతపల్లి: కనీస వేతనం లేని పాత్రికేయ వృత్తిలో ఉంటూ ఊహించని విధంగా ప్రమాదాల బారిన పడితే ఆ కుటుంబాల పరిస్థితి అగమ్య గోచరమేనని ఎలక్ట్రానిక్ మీడియా అల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ వనరాజు అన్నారు. స్థానిక ఐ న్యూస్ పత్రిక పాత్రికేయులు పాంగి సురేష్ అనుకోని రీతిలో చిన్న ప్రమాదానికి గురై చేయి విరగడంతో చికిత్స పొంది ఇంటి వద్దనే ఉండడంతో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నుండి పలువురు పాత్రికేయులు సురేష్ ను ఆయన ఇంటి వద్ద పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ పోషణ నిమిత్తమై తమవంతుగా బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోర్త్ ఎస్టేట్ గా చెప్పుకునే పాత్రికేయులు, నిత్యం ప్రజా సమస్యల వెలికితీతలో నిమగ్నమై ఉండడం తప్ప అటు ప్రభుత్వం గాని ఇటు యాజమాన్యాలు గాని కనీస గౌరవ వేతనం చెల్లించకపోవడంతో కుటుంబ పరంగా పాత్రికేయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. ప్రజా సేవ చేయాలన్న ఏకైక సంకల్పంతో అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న ఏకైక వ్యవస్థ పాత్రికేయ వ్యవస్థ అన్నారు. అటువంటి వృత్తిలో ఉన్న అనేకమంది నేడు ఉద్యోగ, ఉపాధి భద్రత లేక బాధపడుతున్న పరిస్థితి ఉందన్నారు. కుటుంబ యజమానికి ఏ చిన్న ప్రమాదం సంభవించినా ఆ కుటుంబం పరిస్థితి అగమ్య గోచరంగా తయారయ్యే ప్రమాదం లేకపోలేదన్నారు. పాత్రికేయ వృత్తిలో ఉంటూ ప్రమాదాలకు గురైనా, ప్రాణాలు కోల్పోయిన ఆ కుటుంబాలకు తోటి పాత్రికేయులే ఆర్థిక చేయూతను అందించిన పరిస్థితులను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. నమ్ముకున్న వృత్తిని వదులుకోలేక మరోవృత్తిలో ఇమడలేక పాత్రికేయులుగా కొనసాగుతున్న వారి పరిస్థితులను యాజమాన్యాలు గుర్తించాలని, అదేవిధంగా కనీస గౌరవ వేతన సదుపాయం కల్పించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ తన పరిస్థితిని తెలుసుకుని తన తోటి పాత్రికేయులు తనకు బియ్యం, నిత్యవసర సరుకులు అందజేయడం సంతోషంగా ఉందని, ఆపత్కాలంలో ఒకరికొకరు ఈ విధంగా ఆదుకునే విధానం వలన ఇబ్బందులు ఉన్న వారికి ఎంతో ఊరట ఇస్తుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ మీడియా చింతపల్లి ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుడు వి జె దయానంద్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు షేక్ సత్తార్, శంకు రవి, వి కోటి పాల్గొన్నారు.

ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ ప్రణాళిక 2025

విశాలాంధ్ర-పాచిపెంట: పాచిపెంట మండలం లో రైతు సాధికారిక సంస్థ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయాన్ని పెద్ద ఎత్తున తీసుకెళ్లాలని దీనికిగాను అధికారులు రైతులు అందరూ కృషి చేయాలని పాచిపెంట మండలం ఎంపీపీ బద్నాన ప్రమీల అన్నారు వెలుగు కార్యాలయంలో జరిగిన రైతు సాధికార సంస్థ వ్యవసాయ శాఖ మరియు వెలుగు సిబ్బంది సమన్వయ సమావేశంలో మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం బాగుండాలంటే రైతే వెన్నుముక అని కాబట్టి రైతులు వ్యవసాయ ఉద్యోగులు అందరూ సమన్వయంతో పని చేసిన రోజే ప్రకృతి వ్యవసాయం విజయవంతం అవుతుందని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన మార్కెట్ కమిటీకి చైర్మన్ గా ఎన్నిక కాబోతున్న పెద్దలు ముఖి సూర్యనారాయణ మాట్లాడుతూ ఉద్యోగులు ఎంత శ్రమ పడుతున్న ప్రకృతి వ్యవసాయపరంగా రైతులలో స్పందన తక్కువగా ఉందని దీనిని మరింత ముందుకు తీసుకువెళ్లాలంటే గ్రామస్థాయి ప్రణాళికలు అవసరమని రాబోయే రోజులలో ప్రజా ప్రతినిధులను అందరినీ సమన్వయం చేసుకొని ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు ప్రతి రైతు కనీసం తనకున్న వ్యవసాయ క్షేత్రంలో ముందుగా 10% ప్రకృతి వ్యవసాయానికి కేటాయించి ఫలితాలు పొందాలని క్రమంగా దీనిని మరింత విస్తరింప చేయాలని అప్పుడే ఆరోగ్యవంతమైన పౌర సమాజాన్ని స్థాపించవచ్చని తెలిపారు కార్యక్రమంలో పాల్గొన్న పాంచాలి సర్పంచ్ గూడవు యుగంధర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేయాలని ప్రతి గ్రామంలో ఈ సంవత్సరం కనీసం 15 మంది బాగా ప్రకృతి వ్యవసాయాన్ని సాగు చేయడానికి ముందుకు వచ్చే రైతులను గుర్తించి ప్రదర్శన క్షేత్రాలను ఏర్పాటు చేయాలని అలాగే గిరిజన రైతులను మరింతగా ప్రకృతి వ్యవసాయం దిశగా ప్రోత్సహించాలని కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీటీసీ దండి ఏడుకొండలు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో పాడి పంట జంటగా ఉండాలని చిరుధాన్యాల సాగు విస్తీర్ణాన్ని పెంచాలని యంత్రాల సహాయంతో కాకుండా పశువులతో దుక్కి మరియు అంతర కృషి వంటి కార్యక్రమాలను చేసినట్లయితే అధిక దిగుబడులు సాధ్యమని ఏకవంట విధానాన్ని విడనాడి బహుళ పంటలు సాగు చేయాలని కోరారు కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందికి శిక్షణ ఇస్తూ ప్రకృతి వ్యవసాయంలో పిఎండిఎస్ నవధాన్య సాగు ప్రధానమని రైతులందరూ భూమిని ఎక్కువ రోజులు ఖాళీగా ఉంచకుండా 365 రోజులు ఏదో ఒక పంటతో కప్పి ఉంచడం ద్వారా సారవంతమైన మట్టి పోషకాలు కొట్టుకుపోకుండా కాపాడవచ్చు అని తెలిపారు అనంతరం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శారద మరియు యశోదమ్మ ప్రకృతి వ్యవసాయంలో 9 సార్వత్రిక సూత్రాలను డ్వాక్రా మహిళల ప్రాధాన్యాన్ని వెలుగు వ్యవసాయ సిబ్బంది సమన్వయాన్ని వివరించారు అనంతరం ప్రకృతి వ్యవసాయ విజయవంతమైన రైతు గోనాపు రామారావును ఎంపీపీ బద్నాన ప్రమీల మరియు వ్యవసాయ సిబ్బంది దుస్సాలులతో సత్కరించారు ఈ కార్యక్రమంలో వెలుగు సిసి రామకృష్ణ వ్యవసాయ సహాయకులు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆదర్శ రైతులు పాల్గొన్నారు